60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 16
14-4-1989
నెల్లూరు
శుక్రవారం
10 పేజీలు రూ. 1.50

పిసిసిలో మార్పు లేనట్లే!

(హైదరాబాదు ప్రత్యేకం)

ఏ ఐ సి సి అధ్యక్షుని మార్పువిషయంలో రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఒక వర్గం చేసిన ప్రయత్నం ఫలించలేదు. కేంద్రమంత్రులు శ్రీ జలగం వెంగళరావు, శ్రీ శివశంకర్ లతో సహా పలువురు నాయకులు జనార్ధన రెడ్డి తొలగింపును గట్టిగా కోరారు. పిసిసి కార్యవర్గం ప్రకటించిన నాటినుంచి ఈ ప్రయత్నం ప్రారంభమైంది. జనార్ధన రెడ్డి పిసిసి అధ్యక్షుడైనప్పటి ఆయన నియామకంపట్ల ఆ వర్గం పై చెంగేగి వచ్చినది, రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ధిక్కరించే సాహసంలేక అంతమా సమయం కోసం ఎదురుచూశారు. పిసిసి కార్యవర్గం ఎయిర్‌బస్ రూపంలో ప్రకటించడంతో అసమ్మతివాదులకు అవకాశం లభించింది.

వీరి ప్రయత్నాలకు తగినట్లే శ్రీ డి.కె.సమరసింహారెడ్డి, వి.హనుమంతరావు వంటినాయకులు కార్యవర్గంపట్ల వ్యతిరేకత వ్యక్తంచేయడంతో అసమ్మతీయుల బహిరంగంగా బయట కలహానికి సాహసించారు. రాదాపు రెండు వెలుపాలు ఢిల్లీలో తమ బలాంపు విస్తృతంగా ప్రచారం చేశారు. ఢిల్లీ నాయకులు వీరి వాదనంతా విని అప్రసన్నతతో, మార్పు అవసరమనే ఊహ ప్రచలించింది. పత్రికలు పోటీలుపడి మార్పుకు ముహూర్తాలు నిర్ణయించాయి. ఏ రాష్ట్ర నాయకుడు ఏ పని మీద ఢిల్లీకి వెళ్ళినా, పి సి సి విషయమై పర్యంలో కేంద్ర నాయకత్వం వివిధ విన్నపాలు ప్రచారం చేశాయి.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అనంతపురం ట్రస్ట్ సమావేశం విషయమై ఢిల్లీకి వెళ్తే, రాబోయే పిసిసి అధ్యక్షుడు ఆయనే కావచ్చునని ఒక దినపత్రిక వ్రాసింది. రాజీవ్‌గాంధీ ఎట్టకేలకు జనార్ధనరెడ్డి తొలగింపుకు సమ్మతించారని ఒక ఆంగ్లపత్రిక ప్రకటించింది. ఈవార్తలు రాష్ట్రకాంగ్రెస్ వర్గాంలో అయోమయం సృష్టించాయి. ఇదిట్లావుంటే రాజీవ్‌గాంధీ జనార్ధనరెడ్డిని మార్చేప్రశ్నలేదని ప్రకటించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. వెంగళరావును క్రియాశీలకపాత్ర వహించమని చెప్పాలని ఆలోచనలు చేస్తున్నారు. పిసిసి నియామకంగా కొనసాగించి, కేంద్ర నాయకులతో ఏ రాష్ట్ర దేశ సమన్వయ సంఘాన్ని పునర్వ్యవస్థీకరించనున్నారని ఒక వదంతి.

మొత్తంమీద పిసిసి విషయంలో కేంద్ర నాయకత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రాలేకపోతున్నది. అందువల్ల సందిగ్ధంలో పడుతున్నది. ఢిల్లీలోని రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు జనార్ధనరెడ్డిని తొలగించేపనికి ఏ క్రమం లేదని ప్రకటిస్తున్నారు; జనార్ధనరెడ్డి మాత్రం తనపదవికి ప్రమాదంలేదనే ధైర్యంతో కార్యక్రమాలు జరిపించేస్తున్నారు. ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందో ఎవరూ చెప్పలేక పోతున్నారు.

ఐ.ఎ.ఎస్. అధికార్ల కలవరం!

తెలుగుదేశం నాయకులంతా ఆటుపోటి పేటికోలేరు. నిగంమంది మంత్రులు, మహాప్రతినాగం ఎమ్మెల్యేలు జిల్లాల పర్యటనలకుపరిమితంకాకపోవడంతో హైదరాబాదు తెలుగుదేశం శిబిరాలు నిర్మానుష్యంగా కన్పిస్తున్నాయి. చంద్రబాబు నాయుడు సైతం జనచైతన్య యాత్రల కోసం వెళ్తాడవెళ్ళారు. వెంకటేశ్వరరావు తనరంగ్రీ పురాణం కారణంగా కాలంచేరు లోనే వుంటున్నారు. ఎన్. టి. రామారావు అధికసమయం నారాయణ స్థానికంగా లోనే వెల్చిస్తున్నారు. ఆయన అంత శ్రద్ధతీసుకున్నప్పటికీ విశ్వామిత్ర సెట్టింగులు అనుకున్న సమయానికి పూర్తికాలేదు. 10 తేదీ జరగవలసిన షూటింగు కార్యక్రమం వాయిదా పడిపోయింది. కొత్త ముహూర్తం ఇంకా నిర్ణయించలేదు.

అసెంబ్లీ రద్దు వంటి వదంతులు సైతం ఇప్పుడు విన్పించడంలేదు. అందువల్ల రాజకీయవాదులు, పత్రికేయులకు చేతినిండా పనే కరువైపోయింది. పరిపాలన కార్యదర్శి శ్రీ నాయర్‌ను ముఖ్యమంత్రి అవమానించిన తీరుమాత్రమే ఇప్పుడు చర్చనీయాంశంగా వుంది. నాయర్ ఇంకా సెలవు విషయంలో కార్యక్రమంపై ఒక నిర్ణయం తీసుకున్నట్లు లేదు. టి.ఎన్. రాముడు, అమృతమ్మల కూడా సెలవుపై ఆయన కూడా మౌనంగా నిష్క్రమించవలసి వచ్చేట్లుంది.

ఈ పరిణామంవల్ల ఐ ఎ ఎస్ అధికార్లు కలవరపడుతున్నారు. ఐ ఎ ఎస్ సర్వీసు లోని అధికారులు తమకన్నా కింది అధికారిమాదిరి, గౌరవం, ప్రతిష్ఠంతు అధిక విలువ ఇస్తుంటారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అవే కరువౌతున్నాయి.

ఇంకోవిశేషం. ఎన్.టి.ఆర్ ప్రభుత్వంతో పోడకుపమౌతాయనే భయపడుతున్నారు. ఎన్.టి. రామారావు అసెంబ్లీ సమావేశం చివరిరోజులో ప్రతిపక్షాలుగురించి పలు రాయటంలో, సౌకర్యాలు ప్రకటించినప్పటికీ సమ్మెకాలంనాటి 69 రోజుల జీతం సమస్య ఎన్జీఓ నాయకులకు ప్రతిష్ఠా సమస్యగా

—కొరవ 6వ పేజీలో

'యాంటీ ఆనం' కూటమికి డేగా నాందీ ప్రస్తావన!

రామనారాయణరెడ్డి మంత్రిత్వమనే విజాన్ని తెలుగుదేశంలోని ప్రతిపక్షంగా కాకా జిల్లెండుకోలేక పోతున్నారా అన్నట్టుగాలి. రామనారాయణరెడ్డి మంత్రి అయి రెండు నెలలు దాటిపోయింది. ఈ మధ్యలో అయన మూడు నాలుగు సార్లు నెల్లూరు వచ్చిపోయారు; ఉత్తర ప్రాంత సమయంలోకూడా జిల్లా పర్యటన చేస్తున్నారు. కాని రోజులు గడిచేకొద్దీ రామనారాయణరెడ్డి, జిల్లాదేశం పార్టీలోని ఇతర నాయకులకు దూరం పెరిగిపోతున్నదే తప్ప తగ్గడంలేదు. నిజానికి రామనారాయణరెడ్డిపై కత్తిగట్టి, యుద్ధం ప్రకటించవలసిన అవసరం, సందర్భం రెండూ ఇప్పటికిపుడులేవు. అయినా ఆనం వ్యతిరేక కూటమినిర్మాణమాత్రం జరిగిపోతున్నది.

ఈ కూటమికి సహజంగానే జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ శ్రీ డేగ నరసింహారెడ్డి నాయకత్వం స్వీకరించారు. ఈ వ్యతిరేకత విషయం అయనేమీ దాచిపెట్టుకోవడంలేదు. గ్రామాలలో కంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను స్వయంగా జరిపే యడం ద్వారా డేగ నారసింహారెడ్డిగారు మంత్రిపై తొలి తిరుగుబాటు అస్త్రం సంధించారు. మంత్రి జిల్లా పర్యటనలో వున్న సమయంలోనే విడవలూరు, కోటపల్లి గూడూరు, ఆనందసాగరం, ఎ.ఎస్. పేట మండలాలలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ పర్యటన కూడా జరగడం గమనార్హం. తనకు అనుకూలంగా వున్న మండలాధ్యక్షులను పిలిపించి, వారి వారి మండలాలలో కార్యక్రమాలు నిర్వహించమని వత్తిడిచేస్తున్నారట. కొందరు ఆయన మాటను శిరసావహిస్తున్నారు; కావలి మండలాధ్యక్షుడు మాత్రం ఎలా చెప్పలేక, డేగను తన మండల సమావేశానికిపిల్చి, తనుమాత్రం హైదరాబాదుకు వెళ్ళి సాకు తో ముఖం తప్పించారట.

> జి. ప్ర ప డి డి ఓ ను
> సైతం మంత్రి వెంట
> పోరాదని శాసించారట-
> పాపిరెడ్డి, ఎం.సి.,
> వై ఎస్ ఆర్ లు డేగా
> కూటమిలో చేరారు.

ఇంకొక ప్రక్క జిల్లాప్రజా పరిషత్ అధికారులను కూడా మంత్రితోటి వెళ్ళరాదని శాసిస్తున్నారట. డిడిఓ శ్రీ కోటయ్య ఛైర్మన్ మాటను మంత్రికి పరోక్షంగా విప్పించారు. కాయ నివ్వహాయుడనని వివరించి మంత్రి కార్యక్రమాలకు రాలేనని చెప్పించుకున్నారట. నెల్లూరులో వుంటే, పిలవకపోయినందుకు ఎక్కువగా వుంటుందని కాబోలు ఆయన వైద్యమంత్రి శ్రీ సుబ్బయ్యతోటి మద్రాసుకు వెళ్ళిపోయారు.

డేగ నారసింహారెడ్డిగారు మాజీ మంత్రి తోటి కాస్సిసరఫత్ హాజరవుతున్నారు. అయితే అక్కడా అన్యమనస్కంగానే గడిపి, ఆరోగ్యం బాగులేదనే సాకుతో వెను తిరిగి వచ్చేస్తున్నారు. వెంకటాచలం, మనుబోలు మండల సభలలో ఆయన ఉపన్యాసంకూడా చేయలేదు.

పాక్షికంగా మంత్రి జిల్లాపర్యటనలో వున్నప్పుడు, దేశం జిల్లా అధ్యక్షుడు, జి. ప్ర ప ఛైర్మన్ శిష్యుడు అయిన కావలికి ఎమ్మెల్యే ఆవ వాయి శ్రీ. ఉపాధ్యాయని వై.ఎస్.ఆర్. దేగంటి రామనారాయణరెడ్డి తనకంటే తోటా మిగల్చలేదు; వారిని ఎక్కువని పిలవను కూడాలేదు. ఈ సమయంలో వారిద్దరి మన సులనూ గాయపరచినట్లుంది.

తెలుగు పాపిరెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి విడవలూరుకూడా యాంటీ ఆనం కూటమికి మద్దతు పలుకుతున్నారు. తమ రాజకీయ జీవితంలో వయస్సులోకూడా లేని 'కుర్రవాడు' మంత్రి కావడం, తాము గౌరవించలేని రావడం వీరికి కష్టంగా తోస్తున్నట్లుంది. పైపెచ్చు - ఇద్దరికీ మొదటి నుంచి ఆనం వ్యతిరేక వైఖరే!

ఎటొచ్చీ మండలాధ్యక్షులు, అధికారులు లకు మాత్రం ఈ పేచీ ప్రాణాంతకంగా పరిణమిస్తున్నది. వారు మంత్రిని కాదను కోలేరు; ఛైర్మన్‌కు కోపం తెప్పించి జిల్లాలో కష్టాల కొనితెచ్చుకోలేరు. కావలి మండలాధికారి ఇంజనీరింగు ఉన్నతాధికారి ఒకరు, ఛైర్మన్ దగ్గరకు వచ్చి తమగోడు విన్పించుకున్నారట. ప్రోటోకాల్ నిబంధన ప్రకారం మంత్రిని దర్శించుకోవడం తమకు తప్పదని, మీరేమిచెప్తే అది పాటిస్తామని అడిగారట. "నేను కావలికి రావడం లేదు. నీ విషయం నీ ఇష్టం" అని ఏటూ తేల్చకుండా సమాధానం చెప్పారట నారసింహారెడ్డిగారు.

కాని రామనారాయణరెడ్డి నిర్వహించేది పదవులకు కట్టిన మంత్రిత్వ శాఖ అయినా జనార్దనరెడ్డివలెనో, శ్రీనివాసులు రెడ్డివలెనో పార్టీని, అధికారులను శాసించగల్గిన రాజకీయ నిపుణత, సమర్థత ఇంకా అలవడలేదు. అందువల్ల ఇప్పటివరకు

—కొరవ 8 వ పేజీలో

పినాకిని తీరం

మద్రాసు పురస్కారం.

శాస్త్రిగారి శైలి

ఉక్క ఉగాది సంవత్సరంలో ఒక గొప్ప నేను రెండు రకాలు అనుభవించవలసి వచ్చింది. మద్రాసు తెలుగు అకాడమీ అకాడమీ "అమేతర తెలుగు" సంపాదకత్వం నిర్వహిస్తున్నందుకు పురస్కారం అందజేసింది. సహజంగా సంతోషించదగిన విషయం; కాని ఎందువల్లనో నాకు సన్మానాలు సత్కారాలంటే ఒకవిధమైన అలర్జీ. అందువల్లనే నాకు అది సన్మానంగాగాక ఒక శిక్ష అనిపించింది. అట్లా అనిపించిందని నేను చెప్ప కుంటే వమ్ము హిపోక్రట్ అనుకోవచ్చు. కాని మనస్ఫూర్తిగా చెప్తున్నమాట ఇది. అకాడమీ సర్వస్వం అయిన శ్రీ టి. వి. కె. శాస్త్రిగారు అడ్డుపెడుతుండగా గంటల కొలది విడిచారు. అంటే మధ్యాహ్నం మూడునుండి రాత్రి తొమ్మిదిన్నరవరకు కుర్చీల్లోనుండి లేవకుండా, చెవుల కుర్చీకి అతుక్కుపోయినట్లు లేకాదు! నాటినుంచి ఇప్పటికి ఇన్ని గంటలసేపు ఒక్కచోట కూర్చోని ఎరుగను. అది గంటల వివరంగా కూర్చోవలసివచ్చింది అసురులకైపోవలసివచ్చింది; నాలుగురోజులు నడుములు స్వాధీనానికి రాలేదు! వీర్ని సన్మానించదాన్ని శిక్షతో పోల్చడాన్ని శాస్త్రిగారు సీరియస్‌గా తీసుకోరని ఆశిస్తాను.

శాస్త్రిగారిది మద్రాసు తెలుగు అకాడమీ సర్వస్వం అన్నాను. అక్షరాలా అది నిజం. ఆ సంస్థ స్థాపకుడాయన; ప్రేమికుడు; కర్త, కర్మ, క్రియ. ఇందువల్లనే నేను ఆయన్ను సర్వస్వం అనడంలేదు. గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు వగైరా హోదాలు గలిగిన వారెందరోవున్నా, ఆ అకాడమీ దైనందిన క్రియాశీలవ్యక్తి ఆయనొక్కడుగానే కనిపించారు. ఎందువల్లనంటే అతిథులను స్వాగతించడం మొదలు ఎవరి అంతస్తుకు తగిన ఆసనాల్లో వారిని ఆసీనులను చేయడం, వందెట్లును పురమాయించడం, రెండుతాళ్ళు ఒకచోట పెట్టి మంచా అటుఇటు వడుగుల తీయడం, కార్యక్రమాలను నిర్దేశించడం, సన్మానించే దంలో గ వర్నరు చేతికి పూలమాలలు పతకాలు మెమొంటో లు అందించడం, సమ్మానం పొందినవార్యాల వేదికమీద పెద్ద హోదాలవారికిమొదటిపడుసలో కూనేకుర్చీలు వేసి కూర్చోబెట్టడంవరకు ఆయనతీసుకున్న శ్రమనుచూస్తే అకాడమీకి ఆయనే సర్వస్వం అనడంలో అతిశయోక్తి ఏమీలేదు.

అట్లని శక్తినకార్యనిర్వాహకులు సంస్థలో పాత్రగాని, దాని కార్యకలాపాల వల్ల శ్రద్ధాసక్తులుగాని లేవనికాదు. అకాడమీ గౌరవాధ్యక్షులైన పారిశ్రామికవేత్త శ్రీ సి. ఓబులరెడ్డి అమెరికాకు పోయివుండి. అక్కడనుండి సింగపూర్, హాంకాంగ్ వగైరా దేశాలు తిరిగివచ్చి, పర్యటనకు తగిన కాని లేని అకాడమీ ఉగాది పురస్కార కార్యక్రమానికోసం ఆ రాత్రి ఉండిగాంధీకు మద్రాసు చేరారు. అయినా రెండు మూడుగంటలపాటు కార్యక్రమంలోకూర్చున్నారు. అట్లనే రావికొండలరావు, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, నేదళ్ళగాయిని శ్రీపతి ఎస్. జానకి వేదికమీద కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకున్నారు. ఏమైనా అంత భారీ కార్యక్రమాన్ని అంత విజయవంతంగా నిర్వహించడం శాస్త్రిగారికే సాధ్యమైందనేదే నా నమ్మకం.

ఆదున్నర గంటలసేపు కూర్చోవలసి వచ్చిందని నేను వగచాను. కాని కార్యక్రమాలు, అందులో ఎనిమిదేళ్ళ వయోభారంతోనూ మోస్తున్న గవర్నరు డాక్టర్ అలెగ్జాండరుగారిదేర శాస్త్రిగారు యాభై గుంటేశ్వరుడు పెట్టడంవలన. కార్యక్రమం ప్రకారం ఆయన సన్మానింపబడు నీసవారిచేతగాక, ఇతరుల సన్మానించవలసిన వారినిపూనుశాస్త్రిగారు ఆ సాంగత్యం గారిచేతనే సన్మానింప చేసినట్లున్నారు. అందరూ కలిసి బహుశా దాదాపు యాభై మంది వుంటారు. ఒక్కొక్క సన్మాన గ్రహీతను పిల్చినప్పుడల్లా గవర్నరుగారు కుర్చీనుండి లేవడం, పూలమాల, పతకం అందించడం, మెమొంటోను చేతికి అందివ్వడంవరకు గవర్నరు గారి చేతిమీదుగానే జరిపించారు. అంటే ఆయన యాభై సార్లు కూర్చొని యాభైసార్లు లేవవలసి వచ్చిందన్నమాట! అలెగ్జాండరు తన ప్రసంగంలో నెల్లూరుతో తన అనుబంధాన్ని గర్వంగా చెప్పుకున్నారు. పి. ఆర్. కాలేజీలో తాను చెప్పదగ్గ పనిచేసింది ప్రస్తావించి తాను తమిళనాడు గవర్నరైన వెంటనే తాను పనిచేసిన కాలేజీని, నెల్లూరును చూడాలని ప్రత్యేకంగా నెల్లూరుకు వచ్చిపోయినట్లు చెప్పారు. నెల్లూరీయుల స్నేహసౌహార్ద్రత లను ప్రశంసిస్తూ, అంద్రుల భోజనాన్ని, ఔదార్యాన్ని, విశాల హృదయాన్ని నెల్లూరీయులనుంచే అవగతం చేసుకోగలిగానని చెప్పారు. నెల్లూరు అనుబంధాన్ని తన జీవితంలో ఎన్నడూ మరచిపోలేనన్నారు.

కాలాన్ని గడపడానికి అక్కడ ఏర్పాటు చేసినట్లున్నారు; కాని ఏ ఒకటి రెండో తప్ప ప్రేక్షకులకు ఒక్కటీ రుచించలేదు. రుచించలేదు అనడంకంటే, వందాగా లేనిపించి సమయంలో వుంటుంది. నాద స్వరం కర్ణ పేయంగా, శ్రీమతి ఉమ మురళీకృష్ణ భరతనాట్యం నేత్రపర్వంగా, గొల్లపూడి మారుతీరావుగారి 'గిరీశం' అభినయం దర్శనీయంగా, నవ్వులజల్లులు కురిపించి రాళ్ళపల్లి మూగాభినయం వినోదదాయకంగా, కోట శ్రీనివాసరావు తెలంగాణా యాస విని సొంపుగా వుండి నాయుగాని, ఒక్కొక్కదానికి కేటాయించిన కాలం హెచ్చై విసుగు కల్గించాయి. వశిష

- కొరవ 8 వ పేజీలో

6-4-89 'శుక్ల' నామ సంవత్సర 'ఉగాది' నాడు పెద్దరెడ్డి గా పిలువబడే మా పెద్దబాపు పెద్దరెడ్డిగారు కన్నుమూశారు. పేరంపొరిప పెన్నేరి, దుట్టాబుట్ట చదువు. మాటకారి, మా తాడు పేరు, 'పద్ధతి' అనే పదానికి పర్యాయపదం, ఈ సుదీర్ఘకాలంలో మమ్మల్నికూడా పెద్దరెడ్డి గా పిలుచుకుంటారు. అంటేగాని ధనబలం మూలంగా మాత్రం పెద్ద రెడ్డి గా ఖ్యాతిగడించిన ధన్యజీవి. ఈ కీర్తి మిగిలిన వారికి ఆదర్శం కావాలి. ఆయన యశస్సు ఎందరికో స్ఫూర్తినిస్తుంది. ఇందుకు మించిన ఆత్మశాంతి ఏ కర్మ లోను లేదనిపిస్తుంది.

డా॥ కె.సి. రెడ్డి-నెల్లూరు

జమీన్‌రైతు

ఇదా వాక్స్వాతంత్ర్యం?

రాజ్యాంగం ప్రతి భారత పౌరునికి ప్రసాదించిన పలు పవిత్ర [illegible] వాక్స్వాతంత్ర్యం [illegible] వాక్స్వాతంత్ర్యం. ప్రజాస్వామ్యంపై తమ అభిప్రాయం వ్యక్తం చేసే హక్కు, విమర్శించే స్వాతంత్ర్యం మన దేశంలో వున్నాయి. ప్రజాస్వామ్యం పరిపుష్టితో పరిఢవిల్లడానికి మాటల స్వేచ్ఛ అవసరమని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ప్రభుత్వం పని తీరుపైన, న్యాయం ప్రవర్తనపైన, పాలన పోకడంపైన ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుకొని, వ్యాఖ్యానించుకుంటుండే రాజకీయాలు గాడి తప్పకుండా సక్రమ పద్ధతిలో నడుస్తాయని రాజ్యాంగ నిర్మాతలు అనుకొన్నారు. ప్రభుత్వాల స్వకమ నిర్వహణకు ప్రజాభిప్రాయం రూపుదిద్దుకొని, ప్రజా హితం చేయడం అవసరమని భావించారు; అందుకే ఇంగ్లండు వంటి దేశాలతో సమానంగా మనదేశంలోనూ పత్రికలకు పూర్తిస్వేచ్ఛ ప్రసాదించారు.

కాని మనదేశంలో ఈ వాక్స్వాతంత్ర్యం ప్రజాస్వామ్య వికాసం కంటే, వినాశనానికి అధికంగా వినియోగించబడుతున్నది. మరీ దురదృష్టమేమిటంటే దయచు సంస్కారలేని సామాన్యులు ఈ హక్కును దుర్వినియోగం పరచడంలేదు; మేధావులమని, జాతీయ నాయకులమని చెప్పుకునే వారి చేతులలోనే వాక్స్వాతంత్ర్యం నలిగి, నాశనమై పోతున్నది.

ఇందిరాగాంధీ హత్య, బోఫోర్స్ వివాదం, ఠక్కర్ కమిషన్ నివేదికలతోపాటు రాజీవ్‌గాంధీపై వ్యక్తిగతంగా వస్తున్న విమర్శలు, వ్యాఖ్యలు వింటుంటే అసలు ఎటువంటి స్వాతంత్ర్యానికైనా మనం అర్హులమా అన్న సందేహం కల్గుతున్నది. ఇందిరాగాంధీని చంపిన హంతకులను కాపాడడానికి ఎన్ని న్యాయపరమైన దిక్కుమారులు వీలౌతాయో అన్నీ కల్పించిన న్యాయవాది రాంజెఠ్మలానీ ఇప్పుడు రాజీవ్‌గాంధీని బోఫోర్స్ వాదిగా అభివర్ణిస్తున్నారు. ఇందిరాగాంధీ హత్యకు కారకుడు రాజీవేనని కారుకూతలు కూస్తున్నారు. జాతీయ ప్రధానిగా ప్రచారం చేసుకుంటున్న వి.పి. సింగ్ వంటి నాయకులు ఆ ప్రకటనలను పరోక్షంగా సమర్థిస్తూ మాట్లాడుతున్నారు. ఠక్కర్ కమిషన్ నివేదిక విషయంలో ప్రతిపక్ష నాయకులు పలువురు మాట్లాడిన తీరు, రాజీవ్‌గాంధీపై బురద చల్లడానికి చేసిన ప్రయత్నాలు ప్రజాస్వామ్య వాదులందరూ సిగ్గుతో తల దించుకోవలసిన పరిస్థితి కల్పించాయి.

రాజకీయాలలో విమర్శలు సర్వసాధారణం. అయితే రాజకీయ వాదులు విధానాలు, కార్యక్రమాలు విస్మరించి వ్యక్తిగత దూషణలకు, అభాండాలు మోపడంతు ప్రయత్నిస్తే సాంఘిక వాతావరణమే కలుషితమైపోయే ప్రమాదమేర్పడుతుంది. తల్లిని చంపాడని కన్న కొడుకును నిందించే స్థాయికి జాతీయ నాయకులు దిగజారిపోతే దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించగల్గుతుందా? కాంగ్రెస్‌ను గద్దె దింపాలనే ఏకైక లక్ష్యంతో, రాజీవ్‌గాంధీకి ప్రజలలో పలుకుబడి తగ్గలేదనే కడుపుమంటతో, తమకు అధికారం సిద్ధించే యోగం లేదనే నిరాశతో ప్రతిపక్ష పార్టీలు ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి, అడ్డదారులలో రాజీవ్ ప్రభుత్వ పతనానికి ప్రయత్నిస్తున్నాయి. ఆ తొందరలో పదవులకు తవానికి పాల్పడుతున్నాయి.

వ్యక్తురేకాదు - కొన్ని పత్రికలు సైతం ఈ ద్వేషపూరిత విష ప్రచారానికి పూనుకోవడం ఇంకా విచారకరం. ప్రజాస్వామ్య సౌధానికి రక్షణ కవచంగా వుండవలసిన పత్రికలే, ప్రజాస్వామ్య సాంప్రదాయాలు, సూత్రాంతు తిరోధానిర్వాహం అన్యాయం కాదా? ఠక్కర్ కమిషన్ నివేదికకు సంబంధించి రాజీవ్‌పై అనుమానాలు రేకెత్తించే భాగాలను మాత్రమే ప్రచురించి ప్రజలలో దురభిప్రాయాల వ్యాప్తికి పూనుకోవడాన్ని ఏ వాదంతో సమర్థించుకోగలరు? ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక రహస్యపత్రాలు వెల్లడి చేసేటప్పుడు, ఆ పత్రంలోని రెండు వాక్యాలను ప్రజలముందు పెట్టవలసిన బాధ్యత ఆ పత్రికపై లేదా? మంత్రిపదవి ప్రమాణస్వీకార సమయంలో చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించి, వ్యక్తిగత కక్ష, కార్పణ్యంతో ఒక మాజీమంత్రి తనకు రహస్యపత్రాలు అందజేస్తే దానిని స్వీకరించడమేనా? ఇటువంటి దోరణులు దేశద్రోహకు దారితీస్తాయని [illegible] సామాజిక బాధ్యత లేదా?

కాంగ్రెస్ ప్రభుత్వం పతనంకోసం కాచుకొనే విచ్ఛిన్నకర శక్తులు దేశంలో రాజకీయ వాతావరణాన్ని ఎంతగా కలుషితం చేస్తున్నారో, విషపూరితం చేస్తున్నారో గ్రహించుకోలేక పోతున్నారు ప్రతిపక్ష నాయకులు; ప్రజలైనా పూనుకొని వారి కళ్ళు తెరిపించకుంటే ప్రజాస్వామ్యం మనుగడ కష్టమౌతుంది.

జమీన్‌రైతు

14-4-1989

23 సంపుటం ఇవాళ

రాహు కేతువులు

ఇటలీ పై శ్యాం ఒక చేదిన అత్యున్నత రాజ్యాంగ దావనలది ప్రభుత్వ నగరం ఆ దాడి పాపు చేసుకున్నాయి. ఈనాడు మాకు విదారక క్రికెట్ ప్రభుత్వ బాధ్యత విషయంతో మంత్రులతోటి గ్రీసుకుపారిపోయారు. పిల్లలు మనసులోని రాహుకేతువుల వలె యేర్పడి యీ తప్పు దేశాన్ని క్రూరంగా పుడుతున్నారు. ఒకరు ఒకరు వారి స్వార్థం చిన్న చిన్న దేశాలను ఆపాదించుకుంటున్నారు. బ్రిటను సహాయంతోను విడిపిస్తే, అధికార ప్రసంగం చేయవద్దని మందలిస్తున్నారు. జర్మనీ, ఇటలీ దేశాలు కలసి తమ బలాన్ని వృద్ధి చేసుకోడానికి ఎత్తుపై ఎత్తులేస్తున్నాయి.

ఇంతకాలం తనకు ప్రత్యక్షంగా చెప్పు తగులుతున్న పరువు పిల్లలు, మనసులోనూ ప్రభుత్వ తృప్తిపరచ దూరింది. కాని నేడు బ్రిటను అయిన పట్టుకే మోసం వస్తున్నది. మధ్యధరా సముద్రంలో బ్రిటిషువారి ఆధిపత్యానికి భంగపాటు కలుగుతున్నది. ఇటలీ ఆక్రమించిన దేశాన్ని ఆక్రమించుటలో ప్రాధాన్యం చూపిన దేశం కత్తుల [illegible] గురించి [illegible] మా మిత్రదేశాలు సమావేశాలు తీవ్రంగా ఆలోచిస్తున్నాయి.

మైసూరు ఆర్థిక రాజకీయ పొరకాల

మైసూరు ప్రధాన మంత్రి దివాన్ పుట్టణ్ణ సుందరయ్యగారు. ఆర్థిక మంత్రి [illegible] గారు. కాంగ్రెస్ ప్రెసిడెంట్ హనుమంతయ్యగారు.

50 ఏళ్ల క్రితం ఈ వారం

భారతీయ జాతీయోద్యమ చరిత్ర లో ఇంపెరాలను. స్వాతంత్ర్య పోరాట ఉద్యమం, వాలంటీరు శిక్షణ గురించి ఉదుము. ఆంధ్ర రాష్ట్రం నాయకులు ఆహ్వానించబడియున్నారు.

నెల్లూరు ముచ్చట్లు

సంతపేట బస్టాండు

దీన్ని వినాయక సినిమాహాలువద్దకు మార్చారు; సంతోషం.

చెట్లు పుట్టలేని ఆ మరుభూమిలో ఎర్రటెండలో ఆ ప్రయాణీకులు పడు బాధ ఆ ప్రక్క సినిమాహాల్లో కూర్చుని దబ్బుతినుతున్న ఆ విడుకొండవారు గోడకు మెరుగులేర్పడిన తర్వాత తెలుసుకున్నారు. సీ కన్న లం. టీ. [illegible] దీనికి సహాయపడడానికి పూనుకుంటారా.

విభిన్న వార్తలు

రైతుకిస్త

ఈ రాష్ట్రం ప్రభుత్వం గాని రైతులవ్వి మాటపిల్లను బ్రహ్మోగం మధ్యన విడాకులు ఇచ్చారు. ద్వితీయ పత్రిక విడుదల సౌభాగ్యవతి రైతు బిడ్డను ఇవ్వాలి రైతుబిడ్డ స్వర్గీయ మనుష్యుడనాడు అతిశయం.

దిరమామించినందుకు అదృష్టవంతులు కట్టా!

* * *

పరవిక్రయం

పుష్పల్లి దాడు దాయక పాత్ర దారిని. లక్ష మంది సింగలో మద్దె పూల చెప్పులో తేలిపోయింది కృంగారక పల్లె! దస్యాసురుడని చెప్పి చేతులు చెప్పింది ఈ మాహిపెరవార్యకయే.

పరభరి

పందేమారదాన్ని ఆంధ్ర రసజగదుకు సమర్పించిన టి. ఎల్. రెడ్డిగారే ఈ నవలలోని కీర్తికి తూర్తి ఆశ్చర్యంగా.

రెడ్డిగారి ప్రతమ ప్రయత్నమే చనికలోకాన్ని మన్ననం చేసినప్పుడు ఈ ద్వితీయం అద్వితీయంగా ఎందుకుండదు?

శాసన సభలలోనే ప్రజాస్వామ్యం నవ్వులపాలౌతున్నది!

ఇటీవల తమిళనాడు అసెంబ్లీలో జరిగిన సంఘటనలు పార్లమెంటరీ సాంప్రదాయలను, సభామర్యాదలను మంటగలిపే విగా వున్నాయి. ప్రజా సమస్యలను చర్చించే శాసనసభ, సభ్యుల అసభ్య ప్రవర్తనవల్ల రణరంగంగామారి ముష్టియుద్ధాలకు, పరస్పర వ్యక్తిగత దూషణలకు నిలయమవడం ప్రజాస్వామ్య విలువలకే మాయనిమచ్చ. అంతేకాదు నిండు శాసనసభ్యురాలైన జయలలితపై అమానుషంగా జరిపి వస్త్రాపహరణం చెయ్యబోవడం ఆనాగరిక, ఆటవిక చర్య. స్త్రీ అనే ఆలోచన లేకుండా ఒక మంత్రి ఆమెపై చెయ్యి చేసుకోవడం విడంగా దురదృష్టకరం.

శాసనసభలు యుద్ధభూమిగా మార్చడానికి ప్రజాస్వామ్యంపై విశ్వాసమున్న వారందరూ ఖండించాలి. పార్టీలకు అతీతంగా, ప్రజాసమస్యలపై దృష్టి కేంద్రీకరించిననాడు ఇటువంటి విషమ పరిస్థితులు పునరావృతంకావు. ఇకనైనా శాసనసభ్యులు కఠిన ప్రవర్తనా నియమావళిని ఏర్పాటుచేసి సభా సాంప్రదాయాలను, ప్రజాస్వామ్య నైతిక విలువలను కాపాడిన నాడు దేశం గర్వంగా తలెత్తుకోగల్గుతుంది. లేనినాడు ప్రజాస్వామ్యానికి వస్త్రాపహరణం జరిగితీరుతుంది.

గూడూరు — ఎస్. ఎస్. రావు.

రైళ్లలో సంచార పోలీస్ స్టేషన్ల పథకం వైఫల్యం

రైల్వే అధికారుల సహకారం లోపంవల్లనే గూడూరు-విజయవాడ మధ్య రాత్రిపూట వెళ్ళే ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఈ మధ్య ఏర్పాటుచేసిన సంచారపోలీస్ స్టేషన్ల పథకం నిరుపయోగమైపోయింది. రైళ్లలో ఎలాంటి అవాంఛనీయమైన పరిస్థితులు సంభవించకుండా వుండేందుకు మొబైల్ పోలీసుల్లో ఒక రైల్వే హెడ్‌కానిస్టేబుల్, నలుగురు రైల్వే పోలీసులు ఇద్దరు రైల్వేరక్షకసిబ్బందివుంటారు. రైళ్లలోని వివిధ బోగీలలోని మొబైల్ పార్టీ పోలీసులు తిరుగుతూ దొంగలను పట్టుకొంటుంటారు.

అయితే రైల్వేఅధికారులు మొబైల్ పోలీసులున్నందుకు ప్రత్యేక బెర్తులను కేటాయించకపోవడంవల్ల ఈ మొబైల్ పోలీసులు టి.టి.ఇ. ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసివస్తోంది. బెర్తులు ఖాళీగా వున్నాకూడా రైల్వే పోలీసులవల్ల ఏం గొడవ జరుగుతుందోనన్న భయంతో టి.టి.ఇ.లు బెర్తులు లేవంటూ వారిని వెనుకకు పంపేస్తున్నారు. అందువల్ల గత్యంతరం లేక మొబైల్ పోలీసులు జనరల్ కంపార్టుమెంటులోకి వెళ్ళవలసివస్తున్నాడు. దీని ఫలితంగా రైల్వేప్రయాణీకులు దొంగల బారిన గురైనపుడు మొబైల్ పోలీసుల సహాయంతో తెలుసుకొని ఫిర్యాదుచేసేందుకు అవకాశం పొందలేకపోతున్నారు. కనుక రైల్వేఅధికారులు ఈ మొబైల్ పోలీసులకు ఒక ప్రత్యేక కంపార్టుమెంటులో కొన్ని బెర్తులను ప్రత్యేకంగా కేటాయించినట్లయితే రైల్వే ప్రయాణీకులకు ఎంతో ఉపయోగకరంగా వుంటుంది.

నెల్లూరు — వి. జయచంద్రారెడ్డి.

★

లాకప్ హత్యలకు ప్రమోషన్ల సత్కారం!

లాకప్‌లలో పోలీసు వ్యవస్థ ప్రమేయం [illegible] పోలీసు వ్యవస్థను [illegible] ప్రశ్నిస్తున్న సమయం [illegible], పోలీసు అత్యాచారాలు [illegible]. ఆంధ్ర విశ్వవిద్యాలయం [illegible] ప్రొఫెసర్ మహమ్మద్ గౌస్ [illegible] నెల్లూరు టౌన్‌హాల్‌లో 'హ్యూమన్ రైట్స్ అండ్ పోలీస్ [illegible]' సంస్థ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన ఉపన్యాసం చేశారు. [illegible] న్యాయవాద ప్రముఖులు అందరూ, [illegible] ఈ సదస్సులో [illegible] పోలీసు వ్యవస్థ పనితీరుపై అద్భుతమైన విశ్లేషణ చేశారు.

పోలీసు హత్యలు పెరిగిపోతున్న ఈ సమయంలో [illegible] సదస్సు [illegible] ఎంతో అవసరం. పోలీసు స్టేషన్లలో చిత్రహింసలు, [illegible] లాకప్ దాడులు, [illegible] పెరిగిపోవడానికి, మన దేశంలో రాజకీయ వ్యవస్థ [illegible] కారణం. రాజకీయవాదులు - పోలీసుల మధ్య సంబంధం పెరిగిపోతున్నది. తమ అధికారం కాపాడుకోవడానికి నాయకులు పోలీసులను వాడుకుంటున్నారు.

ఈ దేశంలో ప్రజాస్వామిక [illegible] విద్యార్థులకు [illegible] ఉన్నాయి కాని, పోలీసులను అదుపుచేసే [illegible] లేదు; యంత్రాంగమూ లేదు. అందువల్లే లాకప్ హత్యలకు కారకులైన పోలీసులను ప్రభుత్వాలు ప్రమోషన్లతో సత్కరిస్తున్నాయి. [illegible] లాకప్ హత్యలో [illegible], [illegible] లో [illegible] న్యాయాధికారులపై [illegible] వ్యవహరించారు. [illegible] పద్ధతిలో ప్రవర్తించగల్గిన పోలీసుల [illegible]. [illegible] కూడా పోలీసులు [illegible] 'సామ్యం [illegible]' [illegible] ప్రవేశ పెడుతున్నారు. [illegible] పెరిగిపోవడంలో [illegible] ప్రశ్నించారు శ్రీ గౌస్.

గుంటూర్ [illegible] అయన [illegible]

సింహపురి

నెల్లూరు సదస్సులో పోలీసు శాఖపై న్యాయవాదుల విమర్శలు

[illegible] ప్రతి [illegible], పోలీసు [illegible] ఈ సదస్సుకు నెల్లూరు న్యాయవాద ప్రముఖులు శ్రీ [illegible]

రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్రీయ బార్ కౌన్సిల్ సభ్యులు శ్రీ [illegible] వెంకటేశ్వర్లు మాట్లాడారు. [illegible] తప్పుచేస్తే పోలీసులు దండిస్తారు. కాని, పోలీసులు తప్పుచేస్తే దండించే వారెవరూ లేకున్నారాయన. [illegible] సీనియర్ న్యాయవాది శ్రీ వి. అనంత రామయ్య లాకప్ దాడుల [illegible] [illegible]. న్యాయవాదులు శ్రీ పి.పి. రెడ్డి, వై. వి. శేషయ్య, [illegible] ప్రసాద్, వి. సురేష్‌కుమార్ [illegible] మాట్లాడారు. శ్రీ [illegible] సుబ్బారెడ్డి వందనాలు చెప్పారు.

శిక్షణా సదస్సు

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఈ సంవత్సరం 100 [illegible] కేంద్రాలను నిర్వహించాలని [illegible] సాహిత్య సేవాసంస్థ నిర్ణయించింది. ఇందుకోసం [illegible] యువకేంద్రంలో [illegible] ఉపాధ్యాయులకు శిక్షణా సదస్సులు ఏర్పాటు చేసినట్లు సంస్థ వైస్ సెక్రటరీ శ్రీ కె. [illegible] తెలియజేస్తున్నారు. ఈ తరగతులను సంస్థ డైరెక్టర్ శ్రీ [illegible] ప్రారంభించారు. సమన్వయకర్త శ్రీ [illegible] తరగతులను నిర్వహించారు.

నెల్లూరుజిల్లా ఓటర్లు 16 లక్షలమంది

నెల్లూరుజిల్లాలో మొత్తం 16,20,257 మంది ఓటర్లుగా నమోదు అయినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ [illegible] తెలియజేశారు. వీరిలో 18 సంవత్సరాలు పైబడినవారు 1 లక్ష 8 వేల నాలుగుమంది, 22 సంవత్సరాలు పూర్తికానివారు 79 వేల [illegible] మందిని కొత్త ఓటర్లలిస్టులో చేర్చారని,

అయితే [illegible] మంది పేర్లను ప్రత్యేక [illegible] తొలగించడం జరిగిందని వివరించారు.

ఈ ఓటర్ల జాబితాను [illegible] గ్రామాల లోని 1988 పోలింగ్ కేంద్రాలవద్ద 18వ తేదీ నాటికి ప్రదర్శించారని, ఈ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి [illegible] ఈనెల 16వ తేదీ లోగా [illegible] నుంచి నమూనా ప్రతులు పొంది దాఖలు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అయితే ఓటర్ల లిస్టులో చేర్చేందుకు [illegible] సక్రమమైనవి కాని పక్షంలో [illegible] అంటున్నారు.

హైకోర్టు న్యాయమూర్తులకు సన్మానం

[illegible] రామిరెడ్డి [illegible] [illegible] పాతకాలం హైకోర్టు [illegible] శ్రీ [illegible] వరసింహం గతనెల 31 తేది పదవీ విరమణ చేసిన సందర్భంగా హైకోర్టు ఆవరణలో [illegible] సన్మానసభ [illegible]

—కొరవ 8వ పేజీలో

శిల్పులం - దేశానికి వేల్పులం!

- జయంపు కృష్ణ -

యువకుల్లారా!
యువతుల్లారా!!
భారతదేశపు శిల్పుల్లారా!
[illegible] భారత [illegible]ల్లారా!!
[illegible] తెరవండి
[illegible] [illegible]
[illegible] [illegible]
మహాత్ములను, మహర్షులను
కానుకలు పెడు;
వేదాలను, పురాణాలను
నాదాల పేడు;
వివాదాలు పేడు.
స్వాతంత్ర్యానికి [illegible]
స్వచ్ఛందంగా [illegible]
యువకుల్లారా! యువతుల్లారా!!
భారతదేశపు [illegible]ల్లారా!
భారతరత్నం [illegible]ల్లారా!!
పేడు
[illegible]; కృషితో
[illegible]
[illegible] వెళ్ళ
[illegible].
కొత్త [illegible]
[illegible] జీవనం
[illegible]; [illegible].
[illegible], [illegible]
[illegible] ప్రకాశించండి.
[illegible], [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
యువకుల్లారా! యువతుల్లారా!!
[illegible]ల్లారా!!
పిడుల్లారా-[illegible]ల్లారా!!
భారతదేశపు [illegible]ల్లారా!!
[illegible] తెరవండి
[illegible]
[illegible] నడవండి
[illegible] కదలండి!
[illegible] ఎదగండి!!
దేశమాత పిలుస్తోంది
అందుకొండి, అందుకొండి.
సమైక్యతే మనబలం
జైహింద్ మన నినాదం
మాతృభూమి, మాతృభూమి
నమస్కృతిర్నమః.
యువశక్తి దేశశక్తి ఒక్కటిగా కలిస్తే
ఒక్కటిగా గెలిస్తే
నిజం మనం శిల్పులం, ఈ
దేశానికి వేల్పులం!

కొత్త కౌన్సిల్ చేసిందేముంది?

నెల్లూరు మునిసిపాలిటీలో తొలి కాంగ్రెసేతర పాలకవర్గం ఏర్పడి రెండేళ్ళు పూర్తయ్యాయి. నూరేళ్ళ కౌన్సిల్ చరిత్రలో అయితే అధికారులు, కాకుంటే కాంగ్రెసీయులు తప్ప మరొకరు అధికారపీఠం అధిష్టించిన సాధ్యాలేదు. ఆ అవకాశం రమేష్‌రెడ్డికి లభించింది. అంత చిన్న వయస్సులో ఇంత పెద్ద సింహపురి పట్టణానికి ప్రథమ పౌరుడిగా ఎంపిక కావడం నిజంగా అదృష్టమే!

అయితే ఈ అవకాశాన్ని, ఈ అదృష్టాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారా అన్నదే ప్రశ్న. చైర్మన్‌గా ఎన్నికై రెండేళ్ళు గడిచిన సందర్భంగా రమేష్‌రెడ్డి పాత్రికేయులకు పెద్ద విందుచేసి, ప్రగతి నివేదిక పఠించారు. టౌనులో అభివృద్ధి కార్యక్రమాల విషయంలో తాను, తన కౌన్సిలర్లు విశేషకృషి చేస్తుంటే, ఓర్వలేని వారు విమర్శిస్తున్నారన్నది ఆయన అభియోగం. ముందుగా ఆయన ప్రగతి నివేదిక ఆవధరించండి!

1988 సెలికటుపు సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 70 లక్షలరూపాయలతో కొన్ని మునిసిపల్ పనులు పూర్తిచేసి రోజూ 20 లక్షల గ్యాలన్ల అదనపునీరు ఇస్తున్నామని చెప్పారు రమేష్‌రెడ్డి. ఇదికాక ఆంధ్ర [illegible] హైస్కూలుస్థలం గాంధీ గిరిజన కాలనీలలో 28 లక్షల ఖర్చుతో [illegible] నిర్మిస్తున్నారట. 87 లక్షల ఖర్చుతో 266 రోడ్లువేశారట. అందే [illegible] సెంట్ మెంటుకు రూ. 14500 ఖర్చయ్యాయట! [illegible] 1100 నుంచి 1400 కి; ఇంటి [illegible] 18 వేల నుంచి 11900 కి పెంచామని చెప్పారు.

రోడ్లకు ఈ రెండేళ్ళలో కోటి 61 లక్షల 96 వేల 809 రూపాయలు ఖర్చుం టారట; [illegible] కోసం 47 లక్షల 89 వేల 887 రూపాయలు ఖర్చుపెట్టా రట. ఈ రెండు పద్దులు, వర్తించావాటికి చెప్పడానికి తగినట్లు, భారీగా, ఘనంగానే వున్నాయి. అయితే 48 చదరపు కిలో మీటర్ల [illegible] టౌనులో రెండుకోట్లు రూపాయలు ఖర్చుపెట్టినప్పుడు ఆ [illegible] వుండాలి, ఎట్లావున్నాయి అన్నది విషయం

రెండేళ్ల పాలనలో పౌర సౌకర్యాల కల్పనకు ఎంత సమయం వెచ్చించారు?

చైర్మన్‌తోసహా, కౌన్సిలర్లందరూ ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరంలేదా?

రోడ్లంటే [illegible]. [illegible] ఎప్పుడు [illegible] పెట్టారో [illegible] కన్పించకుండాపోవడానికి! మనం [illegible] [illegible], మనం [illegible] [illegible] తిరిగే గుంటలు, గతుకుల్లో ఇంతవరకు [illegible], మార్పులేకుం డానే రెండుకోట్లు పద్దు [illegible] అయిపోయిం దంటే వినడానికి విచిత్రంగా వుండదా? ఈ సంవత్సరం మరొక 8 కోట్ల 51 లక్షల రూపాయల రోడ్లు, సైకులు

వంపై ఖర్చుచేయబోతున్నారట. నెల్లూరు వంటి టౌనుకు 8 కోట్లంటే చాలా పెద్ద మొత్తంక్రింద లెక్క. చైర్మన్‌గారు, అధికారులు ఇచ్చే లెక్కలు చదివి, సంతృప్తి పడకుండా మునిసిపాలిటీ పెడుతున్న ఖర్చు రోడ్ల స్థితిగతులలో కూడ్పుకు తారతమ్యం వున్నదీ, లేనిదీ పర్యవేక్షించడం అవసరం.

రమేష్‌రెడ్డి వ్యక్తిగతంగా ఆవేశం కల్గిన యువకుడు. చైర్మన్‌గా ఎన్నికైన నాడు, ఆయన చేసిన ప్రసంగంలోని, వాగ్దానాలు అమోఘంగా వుండినాయి. ఆ ఆవేశం, ఆ ఉద్వేగం చూస్తే, చైర్మన్‌గా మంచి ప్రతిష్ఠ సంపాదించుకోగలడనే భావం కల్గింది. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుకు 'దత్తపుత్రుడు'గా మెలగుతుంటే వ్యక్తి కావడ్డ, నెల్లూరు విషయంలో మాత్రం [illegible] ఎదుగుతాడనే అభిప్రాయం ఏర్పడింది. అయితే చైర్మన్‌గా సింహపురి పౌరులకు పౌర సౌకర్యాల కల్పనలో వెచ్చించ దగినంత సమయం వెచ్చించడంలేదేమో నన్పిస్తున్నది. ఈ రెండేళ్ళలో చైర్మను, కౌన్సిలర్ల పరిపాలనకంటే, రాజకీయ కార్యకలాపాలకే సమయం వ్యర్థం చేశారన్నది వాస్తవం.

—కొరవ 8వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విహార్యకుడు

రామనారాయణ రెడ్డి

కోర్మికమంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి 8, 9, 10 తేదీలలో జిల్లాలో పర్యటించారు. 11, 12 తేదీలు హైదరాబాదు వెళ్ళి, మళ్ళీ 13 తేదీనుంచి జిల్లాలో తిరుగుతున్నారు. ఆయన సభలన్నీ అట్టహాసంగా జరుగుతున్నాయి. ఉపన్యాసాలు జోరు హెచ్చుగానేవుంది. రామన్న ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని ఒక్కొక్క ఇళ్ళనే తడుముతున్నారు ...

చిన్న వయసులో మంత్రిత్వమనే పెద్ద గౌరవం సంపాదించుకున్న ఆయనలో అన్నగారి మీద అపరిమితమైన భక్తి వుండటంతో పాటు ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగే తత్వం కూడా వుంది ... రామనారాయణ రెడ్డిగారు!

శ్రీనివాసులు రెడ్డి

మాజీ మంత్రి ఆనాల్సి, శేక మాజీ 'శివయ్య సేన' మాజీ గౌరవాధ్యక్షులు తెలియని శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు 13 తేది ఉదయం దాక్కిణాక్ ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరు వచ్చారు. ... పొందాలో తెలియని ఆయోమయంలో వుండిన వారందరూ ఆయన సమక్షంలో హాజరు వేసుకున్నారు. శ్రీనివాసులురెడ్డిగారు మాత్రం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునికి హైదరాబాదునుంచే పోన్‌చేసి సమాచారం అడిగారట.

ఎమ్మెల్యేగా పెద్దగా తిరగలేకపోయిన కొడుకు నియోజకవర్గంలో పడిపోయిన తర్వాత అయినా పర్యటించాలనుకున్నారు ... కార్యక్రమం పెట్టుకున్నారు. ఈ ఎండల్లో అంత శ్రమ పడగలరా!

దాసరి 'ఉదయం' అస్తమించిందా?

సూర్యుడు అస్తమించని సామ్రాజ్యమని విర్రవీగిన బ్రిటిష్ సామ్రాజ్యమే అస్తమించింది. ఆ రాజకీయాలతో కొట్టుమిట్టాడుతుండిన దాసరి నారాయణరావు 'ఉదయం' పత్రిక గానవంలో ఆశ్చర్యమేముంది? తన వృత్తిని అరిగ చిందించి శ్రీ దాసరి పత్రికారంగంలో అడుగు పెట్టడం సాహసమే కాదు, సాహసం కూడా! దినపత్రిక పెట్టినవారు క్రమానుగతంగా వృద్ధికి ... ఒక్కసారి ఆకాశానికి ఎగిరినట్లు అనేక ఎడిషన్లు, ... పత్రికలు ప్రారంభించటం దుస్సాహసమే అవుతుంది. గతపర్యాయం రామానాయుడు జయంతి సభలో ప్రసంగిస్తూ శ్రీ దాసరి, తన గొంతులో ప్రాణమున్నంత వరకు ఉదయం విలువలు నిలబడు ఉంటూ ... చెప్పారు. అప్పటికే 'ఉదయం' ఆర్థిక వూబిలో దిగబడి వుంది. కాని దాసరి పట్టుదల చూసి నప్పుడు అది కష్టాలను గట్టెక్కగలదనే అనిపించింది! కాని ఇప్పుడు వినబడుతున్న దాన్నిబట్టి చిత్రరంగంలో విజయమైన దాసరి, పత్రికారంగంలో పరాజితుడైనాడా అనిపిస్తుంది. అయితే దాసరి తన 'ఉదయం' ద్వారా పరిశోధనాత్మక జర్నలిజానికి కొత్త పుంతలు తొక్కాడు, కొత్త బాటలు వేశాడు.

'ఉదయం' పత్రికను ఒక నెల్లూరు కోటీశ్వర్లు కొన్నారని, అగ్రిమెంటు అయిందని, స్వీటీవమే తరువాయి అని తెలుస్తున్నది. ఇది నిజమైతే ఆ కోటీశ్వరుడుకు ఒక దినపత్రికను నడపగలిగిన ... ఏమిటి? ... ఏ వరి పేరైనా ... ప్రయోగించగలిగితే ... తెలియుచు.

పేరికి రాం ముందిపేరుంది, అంతవాలకు ... ఆయాను ఉన్నాయి. ... అటువంటి పేరు ఎంతో గౌరవంగా, ప్రతిష్టాకరంగా, ... ప్రోత్సాహంగా ... కాని పెండువల్లనో "కొన్ని విషయాల్లో" అపక్రమంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తున్నది. తమపద్ధతి, తమ నడవడి సరిగా వుండాలిగాని, పత్రిక ఎమకాని దానిద్వారా తమ లోపాలను కప్పిపుచ్చుకోదలుచుకోవడం అంటే పెద్దపొరపాటు చేసినట్టుంటుంది. మనజిల్లావాళ్ళ ఒక పెద్ద పత్రికను కొనడం సంతోషమేకాని, దానివెనుక ఉద్దేశం సదుద్దేశమైతేనే అందరి మన్ననలు అందుకోగలుగుతారు.

'ఉదయం'ను నిలబెడుతున్న శ్రీ దాసరికి మా సానుభూతి!

శారదా ప్రియానంద

చిన్మయానందస్వామి శిష్యురాలు శారదా ప్రియానందస్వామిని 7 తేదీ వేణు గోపాలస్వామి దేవాలయం సందర్శించారు. దేవాలయాలు ధ్యాన మందిరాలుగా మారాలని ఉద్బోధించారామె. శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన చిన్న సభలో ట్రస్టుబోర్డు చైర్మన్ శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి, ఆనం వివేకానందరెడ్డి ప్రభృతులు మాట్లాడారు.

పిడతాపోలూరు హత్య-బెయిల్ నిరాకరణ

ముత్తుకూరు మండలం పిడతాపోలూరు సర్పంచ్ శ్రీ పోలిరెడ్డి కోదండరామరెడ్డి హత్యకు సంబంధించి నిందితులుగా భావిస్తున్న ఆరుగురు పెట్టుకున్న యాంటిసిపేటరీబెయిల్ దరఖాస్తును అడిషనల్ జిల్లా జడ్జి నిరాకరించారు. మాజీ సర్పంచ్ శ్రీ నాగారెడ్డి నరసారెడ్డి, సుందరనాయుడు, శ్రీహరినాయుడు, వగైరాలు నిందితులు దరఖాస్తుదారులు. మరొక్క నిందితుడు మాత్రం అడ్వకేట్ శ్రీ రంగనాథం ద్వారా కోర్టుకు సరెండర్ అయినారట.

ఈ హత్య కేసువిచారణలో పోలీసులు మొదట చూపినంత శ్రద్ధ, ఆసక్తి ఇప్పుడు చూపుతున్నట్లులేదు. హత్యజరిగి నెం గడచినా ఎవ్వరినీ అరెస్టు చేయకపోవడం ... హత్యకు కారకులెవరో స్పష్టంగా ఎర్పడకపోవడం ... పోలీసుల దర్యాప్తు ... విచారించాలి!

ఇంద్రజాలికులు

రాష్ట్రంలోని రాజాపు పండుమంది ఇంద్రజాలికులను నెల్లూరుకు పిలిపించి, సాంఘిక మంత్రివర్యులతో సన్మానం చేయాలని ... కోరుకున్నారు ... ఈ ఇంద్రజాలిక సమ్మేళనం 22 తేది టౌన్‌హాల్‌లో జరుగుతుంది.

వసంతోత్సవాలు

స్వర్గీయ తిక్కవరపు సుదర్శనమ్మ స్మారకార్థం ప్రతి ఏటా జరిపే కళాశాల వసంతోత్సవాలు 9, 10 తేదీలలో జరిగాయి. తొలిరోజు తిక్కవరపు రామిరెడ్డిగారి జయంతి. రిటైర్డ్ జడ్జి శ్రీ కె.వి. నారాయణరావు నిజాగాన కవితె రేణు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆయన్ను సన్మానించారు. సాహిత్య సరస్వతి ... శ్రీ గోనుగుంట వెంకటసుబ్బయ్య స్వాగతవందనాలు చెప్పారు.

సుదర్శనమ్మ జయంతి సభకు, కలెక్టర్ సతీమణి శ్రీమతి సుధారాణి అధ్యక్షత వహించారు. మహిళాసభ అధ్యక్షంలో, మహిళా సభ భవనంలో జరిగిన మహిళల సభ అయినా, అధ్యక్షత మాత్రం డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారే వహించారు. సరళా రచయిత్రి శ్రీమతి పోలాప్రగడ రాజ్యలక్ష్మి ఉపన్యసించారు; శ్రీమతి బెజవాడ లక్ష్మీకాంతమ్మ ఆమెను సత్కరించారు. శ్రీమతి పి. శ్యామలారెడ్డి స్వాగతం.

—తరువాయి 6 వ పేజీలో

కర్నూలు అ. సబ్ జడ్జి కోర్టులో

O. S. No. 104/81

గుడిపాటి క్రిష్ణయ్య .. వాది

Vs.

1) బి. గోవిందస్వామినాయుడు

2) బి. నారాయణమ్మ died his L R

3) జె. గోవిందమ్మ

Added as LRFD2 of 218/88 Dated 10-3-89.

- ప్రతివాదులు

పై దావాలో దాఖా పమన్లు తీసుకొను నిమిత్తమై 3వ ప్రతివాది జె. గోవిందమ్మ ఆయన మీకు కోర్టు వారు 27-4-89 తేది వాయిదా వేస్తున్నారు. 3వ ప్రతివాదియైన మీకు పై తేది ఉదయం 10-30 గంటకు హాజరై ఆక్షేపణలున్నచో తెలుపు కొనవచ్చును. అని తెల్పడమైనది.

-యం. డి. హై. రామమూర్తి అడ్వకేటు

పినాకినీతీరం

(2వ పేజీ తరువాత)

నీటిమట్టం

సోమశిల (11.4.89)

1.47 టి. ఎం. సి. (248.80 అ.)

కండలేరు ... 1046 ...

18.4.89 తేది

కనిగిరి రిజర్వాయరు	10.30 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	1.46 అ.
నెల్లూరు చెరువు	12.70 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు (పాతవి) పుట్టి	3800.00
,, (క్రొత్తవి)	1860.00
బి. ఆర్. 20 (క్రొత్తవి)	1760.00
మొలగొలుకు బియ్యం-	
(పాతవి) (70 కి)	880.00
,, (క్రొత్తవి) ,,	840.00
బంగారు సవర (8 గ్రా.)	2400.00
వెండి 10 గ్రా.	88.00

యాంటీ అసం

(2 వ పేజీ తరువాత)

నెల్లూరుముచ్చట్లు

(5వ పేజీ తరువాత)

మార్పు లేదప్లే

(మొదటి పేజీ తరువాత)

గాయని జానకి అవార్డుల త్యాగం

ప్రముఖ గాయని ఎస్. జానకి 1957 లో [illegible] రంగ ప్రవేశం చేసింది. [illegible] 14 భాషల్లో [illegible] పాటలు పాడింది. [illegible] తన గానానికి [illegible] ఎన్నో అవార్డులు [illegible] అందుకున్న ఆమె [illegible] గాయని [illegible] రాష్ట్ర [illegible] అవార్డును [illegible] ప్రకటించింది. [illegible] కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, [illegible] గుర్తింపునివ్వని [illegible] ఆమె తెలియ చేసింది.

ఆమె స్వరకల్పనలో సంగీత కేసెట్ [illegible] 'శ్రీ గీతాం' కేసెట్‌ను విడుదల చేశారు. [illegible] పి. బి. శ్రీనివాస్ [illegible] ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, [illegible] ఎస్. పి. శైలజ, [illegible] రమేష్, [illegible] వాణీజయరాం, [illegible] పాడారు.

మిద్దె బాడుగకు ఇవ్వబడును

నెల్లూరు [illegible] నెం. 17/192 [illegible] బాడుగకు ఇవ్వబడును. [illegible] ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు [illegible] సంప్రదించవలెను.

బి. ఆదెమ్మ

ఫోన్ : 8016 పిపి

కోట డిస్ట్రిక్టు మునిసిఫ్‌వారి కోర్టులో

E. P. No. 41 of 1986 in N. O. S. 632 of 1972

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజరు, నెల్లూరు [illegible]

Vs.

[illegible] వగయిరాలు — [illegible]

— వేలము ప్రకటన —

పై నంబరు దావాలో ప్రతివాది [illegible] చెల్లించనందున [illegible] షెడ్యూలులో [illegible] ప్రతివాదియొక్క ఆస్థిని పై కోర్టువారి [illegible] 2-5-89 తేది పగలు 10-30 గం॥ నుండి బహిరంగముగా వేలము వేయబడును. పాటదారులు [illegible] కోర్టుకు హాజరయి పాటలో పాల్గొని [illegible].

షెడ్యూలు : నెల్లూరు [illegible] సబ్ రిజిస్ట్రేషను [illegible] గ్రామంలో [illegible] అస్తి వివరం :

వ. నెం.	స. నం.	స. నం.	[illegible]	[illegible]	[illegible]	కాని విలువ రూ.
1)	109	371/3	0.75	0.75	0.300 [illegible]	1800/-
2)	546	10/6	0.85	0.35	0.340 [illegible]	1500/-
3)	280	10/4	0.56	0.56	0.240 [illegible]	1700/-

[illegible] 2.45 [illegible] 2.45 0.980 [illegible]

[illegible] రూ. 14,700/-.

పై [illegible] వేలము [illegible] తేది 2.6.89

[illegible] గోపాలరెడ్డి

[illegible]

'పల్నాటి రుద్రయ్య' సుమన్, విజయశాంతి, కోట శ్రీనివాసరావు

దాసరికి కళా సాగర్ సత్కారం

మద్రాసులోని సుప్రసిద్ధ సాంస్కృతిక సంస్థ 'కళాసాగర్' [illegible] శ్రీ సి. ఎస్. రావు, [illegible] గోరంట్ల సుధాకర్ గుప్త, నెల్లూరు 'సర్దార్' [illegible] శ్రీ [illegible] రెడ్డి [illegible] సర్దేశాలుగా వ్యవహరించారు. [illegible] లలో ఎన్నికైన ఉత్తమమైన వారినుంచి [illegible] అవార్డులు [illegible]. 'కళాసాగర్' [illegible] శ్రీ ఎం. ఎస్. రెడ్డి [illegible] వివరాలను తెలియజేశారు.

ఉత్తమ నటుడు: [illegible] ఉత్తమ సంగీత దర్శకుడు: [illegible] ఉత్తమ నేపథ్యగాయకుడు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం [illegible] ఉత్తమ దర్శకత్వం [illegible] (దాసరి నారాయణరావు).

ఎ. వి. ఎం. రెడ్డి చిత్రానికి ముత్యాల సుబ్బయ్య దైరెక్టరు

"శ్రీమతి ఒక బహుమతి" [illegible] హీరో సుమన్, [illegible] ముత్యాల సుబ్బయ్య [illegible] ప్రారంభమై, [illegible].

కోదండరామరెడ్డి హిందీ చిత్రం

[illegible] హిందీలో నిర్మించే చిత్రంలో హీరో అనిల్ కపూర్. ఎ. కోదండరామరెడ్డి [illegible].

నర "హంస" రాజు నూతన పార్టీ

[illegible] నరసింహరాజు [illegible] తెలుగుదేశం పార్టీ [illegible] ప్రజాస్వామిక విధానాలనుండి [illegible] 'నవదేశం' (ఎన్‌డిపి) పేరిట ఒక ప్రాంతీయపార్టీని పెట్టబోతున్నట్లు ఆయన ప్రకటించారు. హైదరాబాద్‌లోని [illegible] 'తెలుగుదేశం' [illegible] 'నవదేశం' [illegible] పార్టీ స్థాపించారు." [illegible] నరసింహరాజు [illegible] సమాధానాలు [illegible] పార్టీ స్థాపించడానికి [illegible]

[illegible] 9 వ పేజీ

ఆత్మకూరు డి. ము. కోర్టులో

O. S. No. 376/87

[illegible] -వాది.

Vs

1. [illegible] వెంకటేశ్వరరావు [illegible] -ప్రతివాదులు.

1. [illegible] వెంకటేశ్వరరావు, 2. [illegible] S/O. [illegible]

పై నెంబరు దావా వారి పిటిషను దావా [illegible] 18-4-89 తేదికి వాయిదా వేయబడియున్నది. కనుక మీరు ఆరోజు పగలు 10-30 గంటలకు పై కోర్టులో హాజరై మీకుగల ఆక్షేపణ లను తెలుపుకోవలసినది. లేనియెడల ఏ పరోక్షముగ తీర్మానింపబడును.

—యస్. మహాదేవరెడ్డి, వాది అడ్వొకేటు.

కోవూరు సబార్డినేటు జడ్జి కోర్టులో

I. A. 262/88 O. S. 216/86

M/s.
Yadlapalli Govindu Setty Trading Firm, Nellore,
Rep by its partners-
-పిటిషనరు.

Vs

[illegible] -రెస్పాండెంటు

పిటిషనరు మీపై పైనల్ డిక్రీ పిటి షను దాఖలు చేసినందున మీకుగల ఆక్షేప ణలు పై కోర్టువారి ఎదుట 27-4-1989 తేది ఉదయం 10-00 గంటలకు హాజరయి తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షముగ కేసు తీర్మానింపబడును.

—యస్. యల్. వి. రమణారెడ్డి,
పిటిషనరు అడ్వొకేటు

అనంతపురం అడిషినల్ జిల్లా జడ్జి కోర్టులో

A. S. 55/84

Between :-

ఎం. లక్ష్మీదేవమ్మ మరియు ఒకరు
—అప్పీలెంట్సు

మరియు

ఎం. సుబ్బన్న మరియు ఇతరులు
—రెస్పాండెంట్సు

To

2) వెంకటమ్మ W/o దేవిరెడ్డి, [illegible] [illegible]

3) ఎం. నారాయణస్వామి S/o సుబ్బన్న, [illegible] S.B.I. [illegible]

4) [illegible]
W/o [illegible]

[illegible] పై అపీలు మీ [illegible] 28-4-89 వతేది [illegible] పగలు [illegible] గంటలకు మీరుగాని, న్యాయవాది గాని [illegible] పై తెలిపిన కోర్టులో హాజరుకావలెను. [illegible] మీ పరోక్షముగ తీర్మానింపబడును.

వి. [illegible]
అప్పీలెంట్సు [illegible] న్యాయవాది.

హెచ్చరిక

నా క్లయింట్ నాగపూడి గోవింద రాజులు [illegible] సంపూర్ణ హక్కు అనుభవముగల [illegible] రాజా [illegible] చంద్రశేఖరు కుమారుడు నాగపూడి రామస్వామి మోసపూరితంగా అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నారు. [illegible] రామస్వామిగారి [illegible] అమ్ముటకుగాని, ఇతర విధ ములైన [illegible] గాని ఎవరికిని హక్కులేదు. అట్లు చేసిన నా క్లయింట్ను గాని, సదరు ఆస్తి నిగాని బద్ధపడవు. అందు మీద మేము తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

షెడ్యూలు

నెల్లూరు [illegible], నెల్లూరు [illegible] నెల్లూరు టౌను [illegible] డోర్ నం. 18/41 గల [illegible] హద్దులు: తూర్పు: [illegible] కొట్టుకు [illegible] ఉమ్మడిగోడ, పడమర: [illegible] స్వంతగోడ, ఉత్తరం: [illegible] కొట్టుకు [illegible] మధ్య ఉమ్మడిగోడ.

—ఆర్. సత్యనారాయణ
అడ్వకేటు

In the Court of the District Judge, Nellore

O. P. No. 133 of 1989

In the matter of the estate of late Thalluru Veeraswamy Naidu of Belayapalli Village.

Thalluru Venkata Bangaru Prasad Chawdary
-Petetioner

Vs.

1. Thalluru Venkata Krishnaprasad Chowdary and (3) others
-Respondents

ప్రకటన

లేటు తాళ్ళూరు వీరస్వామినాయుడు 28-6-83 తేది వ్రాయించిన వీలునామా ప్రకారం నెల్లూరు [illegible] కోర్టు [illegible] O. S. 31 of 71లో గల [illegible] [illegible] కోర్టువారు నోటీసులు [illegible] 27-4-89 తేది వాయిదా వేసినారు. ఇందును గురించి ఏమైనా ఆక్షేపణలుండిన [illegible] ఉదయం 10-30 గంటకు కోర్టుకు [illegible] [illegible] [illegible]

—[illegible]
పిటిషనరు తరపు అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

కోవూరు కాంగ్రెసు మహాసభ
[illegible] ప్రముఖులెల్ల వేదికపైకి
[illegible] రాగానే
[illegible]
[illegible]!

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

[illegible] ఎందుకు [illegible]
పల్లెపల్లె, [illegible]
[illegible]
[illegible]!

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

స్వామి బ్రహ్మానంద
[illegible]
[illegible]
[illegible]
బ్రహ్మానంద, [illegible]!

ప్రజలకోసమెప్పుడు [illegible]
[illegible]!
[illegible] ప్రజలకు [illegible]
[illegible]!

[illegible]
[illegible] కాంగ్రెసుపార్టీలో
[illegible]
[illegible]
[illegible]!

సి. పి. యం.
సి. పి. యమ్ము పార్టీ [illegible]
[illegible]
[illegible]
[illegible]!

[illegible]
[illegible]
[illegible]
[illegible]!
[illegible]!

కాల్ పెన్ను
[illegible]
[illegible]
[illegible]
[illegible]!

సింహపురి

(4వ పేజీ తరువాయి)

[illegible] సభకు [illegible] శ్రీ [illegible] నారసింహారెడ్డి అధ్యక్షించారు. [illegible] నారసింహారెడ్డిగారు శ్రీ నరసింహం ను సన్మానించి, [illegible] పేర్లను ప్రకటించారు. [illegible] ఉపాధ్యా యేతర [illegible] శ్రీ నరసింహంకు గుర్తింపుగా [illegible] బహూకరించింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్ర. వ. అభివృద్ధి అధికారి శ్రీ [illegible] [illegible] ఆవిష్కరించారు. శ్రీమతి [illegible] విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యం. [illegible], [illegible] శ్రీ ఎం. డి. [illegible] మాట్లాడారు. శ్రీ [illegible] వందనసమర్పణ చేశారు.

అహోపా వార్షికోత్సవం

అహోపా 18వ వార్షికోత్సవం, మహిళా [illegible] వ వార్షికోత్సవం ఇటీవల శ్రీ పాండురంగ అన్నదానసమాజంలో జరి గింది. ముఖ్య అతిథులుగా [illegible] మున్సిపల్ ఛైర్మన్ శ్రీ [illegible] [illegible] పాల్గొన్నారు. సంస్థ [illegible] 88-89లో జరిపిన అహోపా కార్యక్రమాలను [illegible]. ప్రెసిడెంట్ శ్రీ [illegible] [illegible] ప్రసంగించారు. అనంతరం జరిపిన ఎన్నికలలో ప్రెసిడెంట్గా శ్రీ [illegible], జనరల్ సెక్రటరీగా యం. [illegible], వైస్ ప్రెసిడెంట్లుగా శ్రీ [illegible] పాండురంగం, శ్రీ [illegible] ఆర్. కృష్ణ మూర్తి, శ్రీ యం. నాగభూషణం, [illegible] [illegible] శ్రీ యం. [illegible] [illegible] అహోపా ఛైర్మన్ శ్రీ [illegible] [illegible] తెలియజేసున్నారు.

వైద్య ఆరోగ్య ప్రదర్శన

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాల సంద ర్భంగా [illegible] జరిగే వైద్య ఆరోగ్య విజ్ఞాన ప్రదర్శనను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ [illegible] 6 తేది ఉదయం ప్రారంభిం చారు. "[illegible]! ఆరోగ్యంగురించి [illegible]!" [illegible] అర్థ మయ్యేరీతిలో ప్రదర్శనలు నిర్వహించా లని ఆమె అన్నారు. [illegible] నిర్వహిస్తున్న ఈ ప్రదర్శ నను [illegible] ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నెల్లూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ [illegible] శేషారెడ్డి [illegible] [illegible] సామాజిక సమస్యం గురించి వివరించే పోస్టర్లు ప్రదర్శనలో వుంచారు. ఈ సందర్భంగా [illegible] ఉచితంగా [illegible] వేయడం, వైద్యసంహాలు అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

నూతన కార్యవర్గం

నెల్లూరు జిల్లాలో [illegible] [illegible] [illegible] 30 తేది [illegible] జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని [illegible] ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా శ్రీ ఎం. [illegible], కార్యదర్శిగా శ్రీ [illegible] నారా యణరెడ్డి, కోశాధికారిగా శ్రీ [illegible] గోపాల కృష్ణ, కార్యవర్గ ఉపాధ్యక్షులుగా శ్రీ వి. [illegible], [illegible] శ్రీ [illegible] [illegible] ఏకగ్రీవంగా ఎంపికైనారు.

జర్నలిస్ట్ యూనియన్ కార్యవర్గం

నెల్లూరుజిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 89-90 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేసింది. అధ్యక్షులుగా శ్రీ [illegible], ఉపాధ్యక్షులుగా శ్రీ [illegible], కార్యదర్శిగా శ్రీ [illegible] సారథి, సహా కార్యదర్శిగా శ్రీ [illegible] [illegible], కార్య వర్గ సభ్యులుగా శ్రీ [illegible] [illegible], శ్రీ [illegible] సుర [illegible], శ్రీ [illegible] శ్రీ [illegible] [illegible], శ్రీ యం. [illegible], శ్రీ [illegible] గోపాలరావు, [illegible] సభ్యులుగా శ్రీ యం. వి. [illegible], శ్రీ ఆర్. ఎం. ఎస్. ప్రకాష్ [illegible], శ్రీ [illegible] కోదండరామిరెడ్డి, శ్రీ [illegible] [illegible] ఏకగ్రీవంగా ఎన్ని కైనారు.

వాహనాలపన్ను జరిమానాల వసూలు

కావలి, కోవూరులలో మోటారు వాహ నాలదళం ఆకస్మికముగా [illegible] వాహన యజ మానులపై 300 కేసులు [illegible] 76 వేలరూపాయల పన్ను జరిమానా రూపంలో వసూలుచేశారు. గతనెల [illegible] [illegible] శ్రీ [illegible] కృష్ణారెడ్డి పర్యవేక్షణలో [illegible] నెల్లూరువద్ద చెకింగ్ ముమ్మరంగా చేశారు. నెల్లూరు, గూడూరు, నాయుడు పేట, సూళ్ళూరుపేట, ఆత్మకూరు, కావలి కోవూరు, [illegible] గతవారం 100 వాహనాలను పట్టుకొని [illegible] రూపా యలు [illegible] వసూలుచేసినట్లు నెల్లూరు ఆర్. టి. ఓ. శ్రీ [illegible] [illegible] తెలిపారు.

భగత్సింగ్ వర్ధంతి

దేశస్వాతంత్ర్యంకోసం బ్రిటిష సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగంచేసిన భగత్సింగ్ వర్ధంతి సందర్భంగా డెమోక్రెటిక్ యూత్ ఫెడ రేషన్ ఆఫ్ ఇండియా నెల్లూరు [illegible] కమిటి ఆధ్వర్యంలో 30 తేది [illegible] జరిపారు. అనంతరం ఏ. సి. సుబ్బారెడ్డి సెంటరులో సభ ఏర్పాటైంది. భగత్సింగ్ ఆశయసాధనకోసం యువకులు పాటుపడా లని సమాఖ్య అధ్యక్షుడు శ్రీ [illegible] [illegible], కార్యదర్శి శ్రీ ఎం. వెంకటేశ్వర్లు తమప్రసంగాలలో అన్నారు.

పొదుపు అలవాట్లు పెంపొందించాలి

[illegible] నిర్వహణలో 2 తేది కలెక్టర్ మీటింగ్ హాలులో మహిళా పొదుపు దినోత్సవం జరిగింది. జాయింట్ కలెక్టర్ శ్రీ [illegible] ముఖ్య అతిథి; నెల్లూరుజిల్లా [illegible] ఆఫీసర్ శ్రీమతి సి. [illegible] ప్రసంగిస్తూ పొదుపు అలవాట్లను స్త్రీలు మరింత పెంచు కోవాలని అన్నారు. నెల్లూరు [illegible] ప్రాజెక్టు అధికారిణి శ్రీమతి [illegible] [illegible] నెల్లూరుజిల్లా సేవింగ్స్ అధికారి శ్రీ [illegible] [illegible] మాట్లాడారు. నేషనల్ సేవింగ్స్ స్పెషల్ [illegible] శ్రీ [illegible] వెంకట సుబ్బయ్య వందనాలు చెల్లించారు.

★

సందేశం

ఏప్రెల్ తిథులు

చైత్రమాసము.

16 శని దశమి రా. 11-17 గం. వ.
16 ఆది ఏకాదశి రా. 12-34 గం. వ.
17 సోమ ద్వాదశి రా. 3-23 గం. వ.
18 మంగళ త్రయోదశి రా. 4-33 గం.
19 బుధ చతుర్దశి పూర్తిగ
20 గురు చతుర్దశి ఉ. 6-16 గం. వ.
పౌర్ణమి [illegible]
21 శుక్ర పూర్ణిమ ఉ. 7-40 గం. వ.

—వ్యాయంపాటుల శ్రీనివాసులు
[illegible]

పెన్నబ్రిడ్జి చెక్‌పోస్టుల బాధపడ లేకపోతున్నాము!

కోవూరు నెల్లూరు మధ్య పెన్నబ్రిడ్జి వద్ద సెంటర్ చెక్‌పోస్టులవల్ల మెయిన్ రోడ్డుపై ప్రతినిత్యం ట్రాఫిక్ జామ్ కల్గుతున్నది. ఈ సెంటర్ వద్ద ఎక్కడికక్కడ చెక్‌పోస్టులున్నాయి. అందువల్ల వాహనాలు నిలిపి చెకింగ్ చేయడంతో ట్రాఫిక్ జామ్ అవుతున్నది. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. [illegible] పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుని ట్రాఫిక్‌ను కంట్రోలు చేసి ప్రయాణీకులకు అసౌకర్యం తొలగించాలి.

శ్మశానవాటికలో అపరిశుభ్రత

[illegible]

కాల్వ గండ్లు నిండి రైతులకు సాగునీరు [illegible] 1 తారీకు 48.81, 3 తారీకు 40.44, 4 తారీకు 86.08, 5 తారీకు 82.48, 7 తారీకు 28.49, 14 తారీకు 31.64, 16 తారీకు 18.77, 9 తారీకు 26.87 అ. మెట్టభూమికి ఎకరాకు 8 తారీకు 0.24పై. 16 తారీకు 0.18 పై, 17 తారీకు

జిల్లావార్తలు

0.11 పై. 20 తారీకు 0.08 పై. 22 తారీకు 0.18పై. 28 తారీకు 0.4పై.

రైతులు ఈసంవత్సరానికి కిస్తుచెల్లిస్తే... [illegible]

దగ్గరకెళ్ళి 'మేం ఎంత కిస్తు చెల్లించాలో చెప్పండి చెల్లిస్తాం.' అని అడిగితే 'లెక్క తెలియక చెప్పాల్సివచ్చింది.' [illegible] అని వాపోతున్నారు. [illegible] రైతులకు ఎంత చెల్లించాలో సరియైన లెక్క తెలియచెప్పి, రైతుల వద్ద వసూలు జరిగేట్లు ఏర్పాటు చేయడం అవసరం.

'దీపమాలిక' పరిచయం

ఉగాది పర్వదిన సందర్భంగా టౌనహాలులో 8 తేది సాయంత్రం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సాహితీ కార్యక్రమం జరిగింది. సభకు [illegible] శ్రీ పి. వెన్నారాయుడు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ కవి ఆచార్య ఎస్. వి. భుజంగరాయశర్మ రచించిన 'దీపమాలిక' (ఆకాశవాణి ప్రసంగ వ్యాస సంపుటి) గ్రంథాన్ని సభ్యులకు పరిచయం చేయడం జరిగింది. జవహర్ భారతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ప్రాచీనసాహిత్యం లోని [illegible] ప్రాచీన కావ్య పరిచయ [illegible] సులభగ్రాహ్యమైన ప్రబంధసాహిత్యంపై ఆసక్తిని పెంచుతుందని అన్నారు. కందుకూరు [illegible] కళాశాల అధ్యాపకులు శ్రీ కె. శ్రీనివాస రావు ప్రసంగిస్తూ 'దీపమాలిక' ను రసమయసాహిత్యగారగా ప్రస్తుతించారు.

ఈ సందర్భంగా భుజంగరాయశర్మ గారిని, ఆయన సతీమణి శ్రీమతి [illegible] గారిని రోటరీ క్లబ్ సన్మానించింది. అనంతరం భుజంగరాయశర్మ రచించిన గీతాలను శ్రీ ఓ. మృత్యుంజయరెడ్డి, కుమారి [illegible] మధురంగా గానం చేసి ప్రేక్షకుల మన్ననలు పొందారు. రోటరీ సభ్యులు శ్రీ పి. [illegible] వందనసమర్పణ చేశారు.

కౌన్సిల్

(4వ పేజీ తరువాత)

అందువల్ల, నెల్లూరుమునిసిపాలిటీ [illegible] అవినీతి పెరిగిపోయింది. [illegible] అధికారులు, సిబ్బంది ప్రజలను పీడించుకుని తింటున్నారు.

[illegible] కౌన్సిలర్లలో [illegible] కాంగ్రెస్‌లోని ఒకవర్గం కౌన్సిలర్లు [illegible]

దూరంగా వుండలేము పొమ్మన్నారు. [illegible] వెంటనే ప్రజలు [illegible] పరిపాలన రావడంతో అదే మెరుగౌతుంది. [illegible] ఓటర్లు [illegible] తప్పదు. ★

నెల్లూరులో మెడికల్‌కాలేజీకి ముఖ్యమంత్రి సమ్మతించాడట- రామనారాయణరెడ్డి చెప్పారు!

లయన్స్‌క్లబ్ జిల్లా సమావేశాలు రెండు రోజులపాటు నెల్లూరులో వేడుకగా జరిగాయి. లయన్స్‌క్లబ్ [illegible] సమావేశ కేంద్రం. [illegible] క్లబ్‌ల సభ్యులు [illegible] కస్తూరిబా కళాక్షేత్రం, [illegible] ఆ నిర్మాణమేమైనరోడ్డు [illegible] కూడా పండుగవాతావరణం [illegible] పోయింది.

8 తేది సాయంత్రం [illegible] ఊరేగింపుగా సభ్యులందరూ కళాక్షేత్రం చేరారు. ప్రతి క్లబ్ సభ్యులు [illegible] లయన్స్ గవర్నర్ డాక్టర్ ఎం. వరసింహులు సభ్యులందర్నీ స్వాగతించారు. ఆ తర్వాత ఆయన అధ్యక్షతలోనే సభ. [illegible] సమితి సంచాలకుడు ప్రొఫెసర్ సి. వి. ఎజా. రత్నం ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ [illegible] పరిచయం [illegible] అని ఉద్బోధించారు. లయన్స్ డిస్ట్రిక్టు మాజీ గవర్నరు శ్రీ ఆర్. వి. వరదనారాయణ క్లబ్‌ల సేవాకార్యక్రమాల గురించి ప్రసంగించారు.

ఆర్ అండ్ బి మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరుజిల్లాకు మెడికల్ కాలేజి మంజూరుచేసేందుకు ముఖ్యమంత్రి సమ్మతించారని [illegible] ప్రకటించారు. [illegible] సంస్థలు [illegible] కోరారాయన.

పరిమ డాక్టర్ కె. ఎస్. [illegible] స్వాగతించారు; శ్రీ [illegible] వందనసమర్పణ చేశారు.

వేడుకగా జరిగిన లయన్స్ క్లబ్ సమావేశాలు

9 తేది క్లబ్‌ల అంతరంగిక [illegible] కలాపాలపై చర్చ; తీర్మానాలు. [illegible] ఎన్నికలు జరిగాయి. గుంటూరుకు చెందిన శ్రీ [illegible] శ్రీ రామమూర్తి లయన్స్ గవర్నర్‌గా ఎన్నికైనారు.

ఈ సమావేశాల సారథులుగా డాక్టర్ కె. సర్వనాథ్, డాక్టర్ ఆర్. [illegible] శ్రీ పి. శ్యామసుందరగుప్త, కె. సుదాకరం, పి. శ్రీ సత్యనారాయణ, డాక్టర్ జి. జయచంద్ర, శ్రీ [illegible] ఉదయభాస్కర్, శ్రీ పి. అనంతకృష్ణ, లయన్‌లేడీ శ్రీమతి వి. [illegible] వ్యవహరించారు. ★

సినిమా

(7వ పేజీ తరువాత)

పాట మా ఆఫీసులో [illegible] సిబ్బంది ప్రస్తుతానికి ఈ పార్టీలో సభ్యులు. నా పాటలు [illegible] ప్రజలు వింటే అర్థమౌతుంది. [illegible] అని ఆయన అనడంలోనే రాజకీయాలంటే [illegible] తెలియని ఆదృశుడని తేటతెల్లమైంది.

[illegible] ఒకసారిమాత్రం నరసింహరాజా [illegible] సమావేశాన్ని ఏర్పాటుచేసి [illegible] ఎన్. టి. ఆర్. [illegible] నరసింహరాజా ఏమి [illegible] పెట్టిన పేరు "[illegible]"!

ఇకమీదట మద్రాసు నగరంలో మీ బస
అవుతుందిక మరపురాని మధురస్మృతి



హోటల్ నిర్మల-దక్షిణ్

ఉమ్మిడియార్సు షాపింగ్ సెంటర్
811, మౌంట్ రోడ్- మద్రాసు-600 002

రైల్వేస్టేషన్, విమానాశ్రయం, బస్టాండు, హాస్పిటల్స్, షాపింగ్ సెంటర్లు వగైరాలకు అతిచేరువలో. అత్యాధునిక వసతులతో. అంకితభావము కలిగిన సేవలతో ఆర్డినరి, ఎ.సి. డీలక్స్ రూములు - ప్రతిరూములో కలర్ టి.వి., టెలిఫోనిక్ షవర్సు, ఎలక్ట్రానిక్ టెలిఫోన్లు, మీ రుచుల సంతృప్తికి ఒక ప్రత్యేకమైన వెజిటేరియన్ రెస్టారెంట్

అనంతలక్ష్మి ఏ.సి.

మీకు మద్రాసు నగరంలో ఆంధ్ర రుచుల పంటలు పండించిన
హోటల్ నిర్మల (వెజ్ మరియు నాన్ వెజ్) సహితం.

శుభ ప్రారంభం 15-4-89' తేది సాయంత్రం 5 గంటలకు

హోటల్ ప్రారంభకులు : గౌ॥ శ్రీ అర్కాట్ యన్. వీరాస్వామి,
తమిళనాడు ఆహారశాఖామాత్యులు

అనంతలక్ష్మి ప్రారంభకులు : గౌ॥ డా॥ ఇ. రామకృష్ణన్
తమిళనాడు ఆది ద్రవిడార్ సంక్షేమ శాఖామాత్యులు

గౌ॥ శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖామాత్యులు
గౌ॥ శ్రీ కె. వేణు, ఎం.ఎల్.ఎ. (తమిళనాడు) ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.

గౌ॥ శ్రీ యం. ఎ. లతీఫ్, ఎం.ఎల్.ఎ. (తమిళనాడు)
కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

మీ ఆదర, అభిమానాలే మాకు శ్రీరామరక్ష

పి. ఈశ్వరరెడ్డి
చైర్మన్

పి. వేణుగోపాలరెడ్డి: M.Sc;
మేనేజింగ్ డైరెక్టర్

పి. శారదారెడ్డి, B.A.
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

డబ్ల్యు. ఎల్. మారియన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
మౌంట్ రోడ్, మద్రాసు - 2.

Edited, Printed & Publishedby N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001